క్లుప్తంగా

ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ


పూజలో పాల్గొన్న భక్తులు

చిల్పూరు: చిల్పూరుగుట్ట బుగులు వేంకటేశ్వర స్వామి సన్నిధిలో మంగళవారం భక్తజనసందోహం నడుమ బంగారు పుష్పాలతో అష్టదళ పాద పద్మారాధన పూజ ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో 108 బంగారు పుష్పాలు, వెండి పాదపద్మాలతో అర్చకులు రవీందర్ శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్రనాగరాజు, కుంచాల సంపత్‌రాజు, శ్యాంసుందర్‌రెడ్డి, సిబ్బంది రమేష్, వీరన్న, మల్లికార్జున్, లక్ష్మి, స్వరూప, కృష్ణ, మహేష్, హరిశంకర్, రాజేష్, విశాల్, శేఖర్, అజయ్, రాములు, వసంత పాల్గొన్నారు.

ప్రజాసేవే ధ్యేయం


మాట్లాడుతున్న రమేశ్

చిల్పూరు: ప్రజాసేవే తన ధ్యేయమని.. అందుకే తనకు ఓటువేసి గెలిపించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఎమ్మెల్యే అభ్యర్థి మారపాక రమేశ్ కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి తెలంగాణ ఉద్యమకారుడిగా, పేదలకు న్యాయసాయం చేసేందుకు ఎంఫార్మసీ, ఎల్‌ఎల్‌బీ పూర్తిచేసిన తాను సామాజిక కార్యకర్తగా, ప్రజా సేవ కోసం ఎన్నికల బరిలో నిలుచున్నానని, నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తా


నర్మెట: మహిళలను ఓటు వేయమని అడుగుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి


జనగామ రోడ్‌షోలో పాల్గొన్న ప్రజలు

- సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యలకు ప్రాధాన్యం
- పరిశ్రమల స్థాపనకు కృషి
- బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నర్మెట: తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ఇప్పలగడ్డలో మంగళవారం రైతుబంధు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తాటికొండ రాజయ్యతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆయన స్థానిక సమస్యలను వింటూ కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాల అమలు తీరుపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకుంటూ బీఆర్‌ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను వివరించారు. నర్మెట, అంజితండా, గుంటూర్‌పల్లి నుంచి ఇప్పలగడ్డకు, ఆగాపేట–రత్నతండాకు సరైన రోడ్డు సౌకర్యం లేదని గ్రామంలో సీసీ రోడ్లు, మురుగునీటి కాల్వలను నిర్మించాలని, దేవాదుల ఓపెన్‌కెనాల్ ద్వారా సాగు నీటి సౌకర్యం కల్పించాలని, పూర్తి స్థాయిలో మిషన్ భగీరథ తాగునీరు అందించాలని, యువత ఉపాధికోసం పరిశ్రమల స్థాపనకు కృషిచేయాలని, అసైన్డ్ భూములను క్రమబద్ధీకరించాలని, ముదిరాజ్‌లకు, గిరిజనులకు కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని, రైతులు కాస్తు చేస్తున్న భూములకు పట్టేదార్ పాస్‌పుస్తకాల్లోని సర్వేనంబర్లకు పొంతన లేదని వాటిని సరిచేసుకునే అవకాశాన్ని కల్పించాలని సర్పంచ్ నీరటి రాణి సుధాకర్ ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన గెలిచిన ఆరునెలలో సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మూడో సారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసి తెలంగాణ మరింత అభివృద్ధి చెందేలా చూడాలని ఆయన ప్రజలను కోరారు. ప్రచారంలో పార్టీ మండలశాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగారావు, ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జడ్పీ కోఆప్షన్ ఎండి గౌస్, ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, సర్పంచ్ కమలాకర్ రెడ్డి, రాజలింగం, చల్మారెడ్డి, అశోక్‌రెడ్డి, అంజయ్య, హెబ్బేజర్, పిట్టల రాజు, క్రాంతి కుమార్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలి

బచ్చన్నపేట: పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని జాగృతి మండల మాజీ అధ్యక్షురాలు పిన్నింటి కావ్యశ్రీరెడ్డి అన్నారు. మండలంలోని గోపాల్‌నగర్, చిన్నరామన్‌చర్ల, తమ్మడపల్లి గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ మేకల కవిత, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మద్దికుంట రాధ, మాజీ సర్పంచ్ కంసాని మమత, ఎంపీటీసీ మామిడి అరుణ, స్వరూప, తార, రాజమణి, విజయ పాల్గొన్నారు.

పల్లా గెలుపే ధ్యేయంగా ముమ్మర ప్రచారం

జనగామ రూరల్: పల్లా గెలుపే ధ్యేయంగా మండలంలో అన్ని గ్రామాల్లో ప్రచారం సాగింది. శామీర్‌పేటలో ఎంపీపీ మేకల కళింగ రాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ తీశారు. చీటకోడూర్‌లో సర్పంచ్ కొత్త దీపక్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. భారీ మెజార్టీతో పల్లా గెలుపు ఖాయం అన్నారు.


నర్మెటలో బతుకమ్మతో పల్లా రాజేశ్వర్‌రెడ్డి


ప్రచారంలో పల్లా, రాజయ్య

జిల్లా సాధన కోసం ప్రాణం పణంగా పెట్టిన


జనగామలో మాట్లాడుతున్న దశమంతరెడ్డి


జనగామ రోడ్‌షోలో బీజేపీ భారీ ర్యాలీ

- రోడ్‌షోలో బీజేపీ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరుట్ల దశమంతరెడ్డి

జనగామ: జిల్లా సాధన కోసం ప్రాణాలు పణంగా పెట్టి ఉద్యమించా.. జనగామ సమగ్రాభివృద్ధి కోసం నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటానని బీజేపీ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని గీతానగర్ నుంచి ఆర్టీసీ చౌరస్తా వరకు ఎన్నికల ప్రచారం చివరి రోజు రోడ్‌షో నిర్వహించారు. ఈ నెల30వ తేదీన జరిగే పోలింగ్‌లో బీజేపీకి ఓట్లు వేసి, కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజన సర్కారును తీసుకురావాలన్నారు. నీతి, అవినీతికి, ధర్మానికి, అధర్మనికి మధ్య జరుగుతున్న పోరాటంలో మీరంతా ధర్మం వైపు ఉండి, తనకు మద్దతు పలుకుతారని బలంగా నమ్ముతున్నామన్నారు. ఆమరణ దీక్ష చేసి జిల్లా సాధించుకున్నామని, ఆ సమయంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎక్కడ ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పార్టీలో ఉంటారో, ఉండరో అనే అనుమానాలను సొంత కార్యకర్తలే అనుమానం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యకర్మంలో నాయకులు కేవీఎల్‌ఎన్‌రెడ్డి, బేజాటి బీరప్ప, బల్ల శ్రీనివాస్, ఉడుగుల రమేష్, శోభనబోయిన శివారాజ్ యాదవ్, సొడ రమేష్, బేజాడి బల్ల శ్రీనివాస్, దేవరాయ ఎల్లయ్య, వారణాసి పవన్ శర్మ, కొంతం శ్రీనివాస్, పైసా రాజశేఖర్ మాదిగ పాల్గొన్నారు.

జనగామలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

బచ్చన్నపేట: జనగామ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. దశమంత్‌రెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. మండల అధ్యక్షుడు సోమిరెడ్డి, సిద్ధులు, గణేష్, గద్ద రాజు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు గాయాలు

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామ బస్టాప్ సమీపంలో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొట్టగా డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఎస్సై వినయ్‌కుమార్, కానిస్టేబుల్ వీరన్న, 108 ఈఎంటీ హరికృష్ణ, పైలట్ యాకయ్య కథనం ప్రకారం.. హనుమకొండ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఓ లారీ టైర్ సోమవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో పంక్చర్ కాగా డ్రైవర్ రోడ్డు పక్కన నిలిపాడు.

కాగా మంగళవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో లోడ్‌తో హనుమకొండ నుంచి హైదరాబాదడ్‌కు వెళ్తున్న మరో లారీ ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీని నడుపుతున్న నల్గొండ జిల్లా చింతపల్లి మండలంలోని గొరారం గ్రామానికి చెందిన డ్రైవర్ తంబలపల్లి యాదయ్య కాళ్లు విరిగిపోగా లారీ క్యాబిన్‌లోనే ఇరుక్కుపోయాడు. అతడు ఆర్తనాదాలు చేస్తుండగా వ్యవసాయ బావుల వద్దకు వెళ్తున్న వ్యక్తులు గమనించి స్థానిక ఎస్సైకి, 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. 108 సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని యాదయ్యకు గ్లూకోజ్‌లు ఎక్కించడంతోపాటు ప్రథమ చికిత్స అందించారు. పోలీసులు సుమారు గంటపాటు శ్రమించి జేసీబీ సాయంతో డ్రైవర్‌ను కాపాడి 108 వాహనంలో చికిత్స కోసం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

బచ్చన్నపేట: మండలంలోని పలు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను ఎంపీడీఓ రఘురామకృష్ణ, ఎస్సై కంకల సతీష్, నోడల్ అధికారులు మంగళవారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ గురువారం నిర్వహించే శాసన సభ ఎన్నికల సందర్భంగా అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఉన్నాయా, వచ్చే ఎన్నికల అధికారులు, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించామని తెలిపారు. పలు బూత్‌ల్లో అసంపూర్తిగా ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించామని చెప్పారు. పోలింగ్ బూత్‌లకు వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి


బచ్చన్నపేట: ఎన్నికల ప్రచారంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి


నర్మెట: బైక్ ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

- ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా
- కాంగ్రెస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

బచ్చన్నపేట: కాంగ్రెస్ హయాంలోనే ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఆ పార్టీ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో స్థానిక నాయకుడినైన తనను ఆదరించి గెలిపిస్తే అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ చేతిగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లగోని బాలకిషన్‌గౌడ్, బుర్రా బాలమణి, అయిలుమల్లయ్య, వెంకట్‌రెడ్డి, మోహిన్‌రెడ్డి, రమేష్, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతాప్‌రెడ్డిని అసెంబ్లీకి పంపాలి

కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఆయన కూతురు సాయి ప్రియాంకరెడ్డి, కోడలు కొమ్మూరి నాగప్రియాంకరెడ్డి కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో వారు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మన ప్రాంత నాయకుడిని గెలిపించుకుంటే నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.


జనగామ రోడ్‌షోలో పాల్గొన్న జనం

కొమ్మూరిని గెలిపించండి..

నర్మెట: స్థానికుడు, అభివృద్ధి ప్రదాత, నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడైన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో చివరిరోజైన మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి మండలకేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. తెలంగాణాలో ప్రస్తుతం అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలతో పాటు కాంగ్రెస్ ఆరుగ్యారంటీ పథకాలు ప్రజలకు అందుతాయని, జెడ్పీటీసీగా, ఎమ్మెల్యేగా పలు అభివృద్ధి పనులను చేసిన ప్రతాప్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కల్యాణం మురళి, నాయకులు ప్రజ్ఞాపురం శ్రీధర్, రామకృష్ణ, అంజయ్య, వెంకటయ్య, పరమేశ్వర్, బండి అశోక్, చెవుల రాజు, మహేష్, యాదగిరి, కరుణాకర్‌రెడ్డి, వినోద్, శ్రీను, చందర్, నాగరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమవుతాం..


మాట్లాడుతున్న కడియం శ్రీహరి


ఘన్‌పూర్‌లో హాజరైన జనం

- ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా
- బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్: మోసపూరిత హామీలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే అభివృద్ధిలో పదేళ్లు వెనక్కు వెళ్లడం ఖాయమని, విజ్ఞులైన ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలని బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని శివునిపల్లి, ఛాగల్లు, స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఘన స్వాగతం పలికారు. ఘన్‌పూర్‌లో స్థానిక శివాజీచౌక్ నుంచి పాత గాంధీ చౌరస్తా మీదుగా బస్టాండ్ వరకు రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నారు. తెలంగాణ రాక ముందు కరువు కాటకాలు ఉండేవని, ప్రస్తుతం రెండు పంటలకు సాగునీరు అందుతున్నాయన్నారు. కాంగ్రెస్ నేతలు రైతులకు 24 గంటల కరెంటు వృథామని అంటున్నారని, 24 గంటల కరెంటు కావాలా, మూడుగంటల కరెంటు కావాలా తేల్చుకోవాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు సీహెచ్.నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, బూర్ల శంకర్, సర్పంచ్‌లు తాటికొండ సురేష్, పోగుల సారంగపాణి, పొన్నం రాజేష్, ఎంపీటీసీలు బూర్ల లతా, గుర్రం రాజు, గన్ను నర్సింహులు, మునిగెల రాజు, కనకం స్వరూపగణేష్, నాయకులు కనకం రమేష్, ఒగ్గు రాజు, చిగురు సరిత, తోట సత్యం, పోశాల క్రిష్ణ, గోనెల ఉపేందర్, బైరు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నమిలిగొండలో కడియం కుమార్తెల ప్రచారం

కడియం శ్రీహరిని గెలిపించాలని కోరుతూ మండలంలోని నమిలిగొండలో ఆయన కుమార్తెలు డాక్టర్ కావ్య, రమ్య విస్తృత ప్రచారం చేపట్టారు. పార్టీ శ్రేణులు, కడియం అభిమానులు, మహిళలతో కలిసి గ్రామంలో ర్యాలీ చేపట్టి ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.


ఘన్‌పూర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కడియం తదితరులు


నమిలిగొండలో ప్రచారంలో కడియం శ్రీహరి కుమార్తెలు డాక్టర్ కావ్య, రమ్య

అనంతరం ఎంపీటీసీ పురమాని రజాక్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కడియం కావ్య మాట్లాడారు. సర్పంచ్ డ్యాగల ఉప్పలస్వామి, ఎంపీటీసీ పురమాని రజాక్, నాయకులు పురమాని ఐలోని, మోటం ప్రభాకర్, కోల హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని తాటికొండలో వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కడియం శ్రీహరిని గెలిపించాలని విస్తృత ప్రచారం చేపట్టారు. పార్టీ శ్రేణులు, గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు.

శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలి

చిల్పూరు: సాధారణ ఎన్నికల్లో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, చిల్పూరు ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు కోరారు. మండలంలోని చిల్పూరు, పల్లగుట్ట, రాజవరం, చిన్నపెండ్యాల, వంగాలపల్లిలో మంగళవారం చివరి రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే శ్రీహరి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, చిల్పూరు సర్పంచ్ రాజ్‌కుమార్, ఎంపీపీ సరితబాలరాజులు పాల్గొన్నారు. పల్లగుట్టలో శ్రీధర్‌రావు 100 బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. ఎంపీటీసీ ఉమసమ్మయ్య, లలితశ్యాంకుమార్‌రెడ్డి, సర్పంచ్ అరూరి ప్రణితప్రదీప్, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, జనగాం యాదగిరి, దామోదర్, సుదర్శన్, జనగాం యాదగిరి, దామోదర్, సుదర్శన్, హరిబాబు, యాకూబ్ తదితరులు ఉన్నారు.

బైక్ ర్యాలీ..

జఫర్‌గఢ్: కడియం శ్రీహరిని గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు గ్రామాల్లో భారీ బైక్ ర్యాలీని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడియం శ్రీహరిని ఆదరించి ఓటు వేయాలని అభ్యర్థించారు. పార్టీ జిల్లా నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి, బానోత్ రాజేష్‌నాయక్, గుజ్జరి రాజు, అన్నెపు అశోక్, కుల్లా మోహన్‌రావు, జ్యోతి యాకయ్య, మొగిళిపాక నర్సింగం, ఇల్లందుల మొగిళి, తాటికాయల వరుణ్, ఎండి నజీర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధర్మసాగర్‌లో..

ధర్మసాగర్: శ్రీహరిని గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కడియంను గెలిపించాలని నినాదాలు చేశారు. సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, ఎంపీటీసీ రాజు, నాయకులు ప్రభుదాస్, సోమయ్య, రాజు, రమేష్, రమేష్, ప్రతాప్, నవీన్, ప్రదీప్‌కుమార్, చంద్రశేఖర్, ప్రవీణ్, శ్రీనివాస్‌రెడ్డి, మాదవరెడ్డి, చందర్‌రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

ముమ్మరంగా ప్రచారం..

రఘునాథపల్లి: మండలవ్యాప్తంగా కడియం శ్రీహరి గెలుపునకు పార్టీ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. నమూనా ఈవీఎంతో కడియం కారు గుర్తుకు ఓటేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కంచనపల్లిలో సర్పంచ్ గవ్వాని విజయనాగేశ్వర్, ఎంపీటీసీ కేమిడి రమ్యరాజు, గుండె జోసెఫ్‌ల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఫతేషాపూర్, ఇబ్రహీంపూర్‌లో ర్యాలీలు తీశారు. కార్యక్రమంలో గన్నోజు మధు, దొరగొల్ల యాదగిరి, మోర్తాల మహేందర్, దామెర వెంకన్న, కాసర్ల లక్ష్మయ్య, పండుగ ప్రేమ్, ఎంపీటీసీ శాగ నాగరాజు, యామంకి కృష్ణ, గాజులపాటి మహేందర్, వీరోజి, మోహన్‌రావు, శ్యాంసుందర్ తదితరులు ఉన్నారు.

ఇందిర గెలుపునకు ఇంటింటి ప్రచారం

రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్, ఖిలాషాపూర్, నిడిగొండ, కంచనపల్లి, రఘునాథపల్లిలో మంగళవారం కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమలు చేయనున్న ఆరు గ్యారంటీ పథకాలపై ఓటర్లకు వివరించారు. పలు గ్రామాల్లో చేతిగుర్తుకు ఓటేయాలని ర్యాలీలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, నాయకులు నీలం యువరాజ్, మినుముల యాదవరెడ్డి, పోకల శ్రీనివాస్, చింత నరేష్, ఎండీ యాకుబ్, పసులాది రాకేష్, గిరబోయిన సతీష్, గ్యార నాగరాజు, దొరగొల్ల సత్తయ్య, కొత్తపల్లి కిరణ్, నోముల సత్తయ్య, మాటూరి పోశెట్టి, రమేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ తీస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎయిడ్స్ నివారణకు కృషి చేయాలి



విద్యారణ్యపురి: ఎయిడ్స్ నివారణకు విద్యార్థులు కృషి చేయాలని హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హనుమంతు కోరారు. డిసెంబర్ 1న అంతర్జాతీయ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై విద్యార్థులకు మంగళవారం వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో ప్రతిభను కనబరిచిన వారికి డిసెంబర్ 1న బహుమతులు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు చందులాల్, శ్రీదేవి పాల్గొన్నారు.